

ఖిల్లా పరిసరాల్లో గడ్డిని తొలగిస్తున్న కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు



శ్రమదానం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు

# శ్రమదానం చేయడం అభినందనీయం

- కలెక్టర్ డాక్టర్ డీ గోపి
- ఎలగందుల ఖిల్లాను శుభ్రం చేసిన అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు

కొత్తపల్లి, అక్టోబర్ 8: ఎలగందుల ఖిల్లా రూపురేఖలు తిరిగి సంతరించుకునేలా అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రమదానం చేయడం అభినందనీయమని కలెక్టర్ డాక్టర్ బీ గోపి కొనియాడారు. కొత్తపల్లి మండలం ఎలగందుల ఖిల్లాలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 15 మండలాలకు చెందిన 3 వేల మంది అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులతో మెగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు ఖిల్లా పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొదలు, గడ్డి, చెత్త ప్లాస్టిక్‌తో నిండిపోయిన ఎలగందుల ఖిల్లా పరిసరాలను శుభ్రం చేసి పూర్వ వైభవం తీసుకువచ్చినట్లు తెలిపారు. సర్పంచులు, ప్రజలు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు కలిసికట్టుగా పని చేయడం అభినందనీయమని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, మన ప్రాచీన, వారసత్వ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, దీనిని నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు. కొత్తపల్లి, కరీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్‌గౌడ్, సర్పంచ్ షర్మిల, ఎంపీటీసీ మంద రమేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ నరేశ్, డీఆర్డీవో శ్రీలత, డీపీవో వీర బుచ్చయ్య, డీఈవో జనార్దన్ రావు, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, ఎంపీడీవోలు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, దివ్యదర్శన్ రావు, యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్త రమేశ్, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, 15 మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటీల నిర్మాణంతో తీరనున్న రైతుల కష్టాలు

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- ఓటీ భూనిర్వాసితులకు రూ. 50 కోట్ల విలువైన పరిహారం చెక్కులు అందజేత





భూనిర్వాసితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, డిప్యూటీ కలెక్టర్ సదానందం

చొప్పదండి, అక్టోబర్ 8: మోతె ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా చేపడుతున్న ఓటీల నిర్మాణంతో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తీరనున్నాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లిలోని నివాసంలో ఆదివారం ఆయన డిప్యూటీ కలెక్టర్ సదానందంతో కలిసి చొప్పదండి మండలంలోని ఓటీ భూనిర్వాసితులకు రూ.50 కోట్ల విలువైన పరిహారం చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాళేశ్వరం జలాలతో చొప్పదండి నియోజకవర్గం సస్యశ్యామలమైనట్లు తెలిపారు. మెట్ట ప్రాంతాలకు సైతం కాళేశ్వరం జలలాను తీసుకువచ్చిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 4 ఓటీల పరిధిలో 33.499 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్టపరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇప్పిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కాలువల నిర్మాణంతో గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లో ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, సర్పంచ్ అప్పిడి సౌజన్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గన్ను శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

### నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. చొప్పదండిని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతానని స్పష్టం చేశారు. పట్టణంలో మినీ స్టేడియం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గంగాధర మండలం బూరుగుపల్లిలోని నివాసంలో చొప్పదండికి చెందిన బీజేవైఎం పట్టణాధ్యక్షుడు తాడూరి శివకృష్ణ, పలువురు నాయకులు ఎమ్మెల్యే సుంకె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను చూసే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. స్థానికేతరులతో చొప్పదండి నియోజకవర్గానికి ఒరిగిదేమీలేదని విమర్శించారు. వారికి ఈ ప్రాంతంపై మమకారం ఉండదన్నారు. స్థానికుడైన తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, నాయకులు గన్ను శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





బీజేవైఎం నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

# మంత్రి చొరవతో ముస్లిం డివిజన్ల అభివృద్ధి

కలెక్టరేట్, అక్టోబర్ 8: రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ చొరవతోనే నగరంలోని ముస్లిం డివిజన్లు అభివృద్ధికి నోచుకున్నాయని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. నగరంలోని 47, 54వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం మంత్రి గంగుల కమలాకర్ శంకుస్థాపన చేయించారు. అనంతరం సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్‌ను నాలుగోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఏడు దశాబ్దాల్లో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని, ఏడేళ్లలో సీఎం కేసీఆర్ చేశారని కొనియాడారు. నగర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, హరీశ్‌రావు, మేయర్ సునీల్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేత కార్మికులకు అండగా బీఆర్ఎస్



పద్మనగర్‌లో పద్మశాలీ సంఘం భవనానికి భూమిపూజ చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- నగరంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కార్పొరేషన్, అక్టోబర్ 8: నేత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరంలో జిల్లా పద్మశాలీ సంఘం నేత బజార్‌లో, 15 డివిజన్ (మార్కండేయనగర్) పద్మశాలీ సంఘం కమ్యూనిటీ భవనాలకు, పద్మనగర్‌లో జిల్లా పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నేత కార్మికులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. నేత కార్మికులకు పింఛన్ అందించడంతో పాటు సబ్సిడీపై పరికరాలు కూడా అందిస్తోందన్నారు. ఆర్థికంగా ఎదుగదలకు కూడా తోడ్పాటు అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వాసాల రమేశ్, అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి కృష్ణహరి, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, నగర అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, మార్కండేయనగర్ పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి వొడ్నాల రాజు, పద్మశాలీ సంఘం నాయకులు మధు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ట్రెజరీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న సంఘం సభ్యులు

కలెక్టరేట్/కొత్తపల్లి, అక్టోబర్ 8: ట్రెజరీ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి ఆదివారం భూమి పూజ చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరుకాగా, జిల్లా కోశాగారశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ట్రెజరీ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం కొండయ్య, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, ఎస్టీవో అహ్మద్ అబ్దుల్ రసూల్, ఎండీ అఖిల్, టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, సర్దార్ హర్మీందర్‌సింగ్, మారుపాక రాజేశ్ భరద్వాజ్, రమేశ్‌గౌడ్, రాజయ్య, దేవేందర్, రమేశ్, శశికుమార్, మహ్మద్ రసూల్, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ప్రవీణ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ నిర్మాణం మహిళలతోనే సాధ్యం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 8: వివక్షలు లేని నవయుగ నిర్మాణం మహిళలతోనే సాధ్యమని రచయిత్రి, ప్రజాస్వామిక రచయితల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత పేర్కొన్నారు. తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఫిలింభవన్‌లో ఆదివారం రచయిత్రి నాంపల్లి సుజాత రచించిన హోం మేయర్ పుస్తకావిష్కరణకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సత్య మార్గ పథంలో సుజాత కవిత్వం సాగుతున్నదని అభినందించారు. పుస్తకాన్ని టీకే మణిమాల స్వీకరించగా, జేయూ విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ కొమ్రరాజు రాజ్యలక్ష్మి సమీక్ష చేశారు. సాహితీవేత్తలు గాజోజు నాగభూషణం, బూర్ల వెంకటేశ్వర్లు, తోట నిర్మలారాణి, ఏదునూరి రాజేశ్వరి, సీవీ కుమార్, విలాసాగరం రవీందర్, పెనుగొండ సరసిజ పాల్గొన్నారు.